


# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

పేజీలు : 4 వెల రూ.4/-

సంపుటి : 7 సంచిక : 270

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

బుధవారం 6 మార్చి 2024

# మళ్లీ నేనే సీఎం

● ఈసారి విశాఖలోనే ప్రమాణస్వీకారం ● ఎన్నికల తర్వాత నేను విశాఖలోనే ఉంటా ● 'విజన్ వైజాగ్' పేరిట పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి














**విశాఖపట్నం,కలంకౌంటర్ :** మూడు రాజధానులంటూ ఇన్నాళ్లూ ప్రజలను మభ్యపెడుతున్న ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి మరోసారి విశాఖ జపం చేశారు. నగర అభివృద్ధికి పదేళ్ల ప్రణాళిక ఉందని చెప్పారు. చెన్నై, హైదరాబాద్‌కు ధీటుగా అభివృద్ధి చేస్తామన్నారు. 'విజన్ వైజాగ్' పేరిట పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల తర్వాత నేను విశాఖలోనే ఉంటా. ఈసారి సీఎంగా ఇక్కడే ప్రమాణ స్వీకారం చేస్తా. నగర అభివృద్ధికి ఆచరణాత్మక ప్రణాళిక అవసరం. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే చేయలేదు. కేంద్రం సహకారం ఉండాలి. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య నమూనా కావాలి. సమష్టిగా కృషి చేస్తేనే విశాఖ నగరం మారుతుంది. అమరావతికి నేను వ్యతిరేకం కాదు. శాసన రాజధానిగా అది కొనసాగుతుంది. అక్కడ 50వేల ఎకరాల బీడు భూమి తప్ప ఏమీ లేదు. అమరావతిని అభివృద్ధి చేయాలంటే ఎకరానికి రూ.2 కోట్లు అవుతుందని వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన విజన్ విశాఖ సదస్సులో సీఎం జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఎన్నికల్లో ఈసారి కూడా విజయం తమదేనని, మళ్లీ గెలిచి విశాఖ నుంచి సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తానని వెల్లడించారు. వచ్చే ఎన్నికల తర్వాత విశాఖ నుంచే పరిపాలన సాగిస్తానని తెలిపారు. అమరావతి రాజధానికి తాము వ్యతిరేకం కాదని, అమరావతి ఇప్పటికే శాసనరాజధానిగా కొనసాగుతోందని పేర్కొన్నారు. విభజన తర్వాత హైదరాబాద్ ను కోల్పోయామని, అందుకే విశాఖ వంటి పెద్ద నగరం రాష్ట్రానికి అవసరం అని సీఎం జగన్ స్పష్టం చేశారు. అభివృద్ధిలో విశాఖ నగరం దూసుకెళుతోందని అన్నారు. హైదరాబాద్ కంటే విశాఖలో అభివృద్ధి అధికంగా జరుగుతోందని వివరించారు. బెంగళూరు కన్నా విశాఖలోనే మెరుగైన సదుపాయాలు ఉన్నాయని చెప్పారు. కానీ కొన్ని మీడియా సంస్థలు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తూ, విపక్షానికి లబ్ధి చేకూర్చేలా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. కోర్టు కేసులతో విపక్షాలు అడ్డుకుంటున్నాయని, స్వార్థ ప్రయోజనాల కోసం విశాఖపై విషం చిమ్ముతున్నారని సీఎం జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.



# భారత్ ను ప్రపంచంలో అగ్రగామి దేశంగా చేస్తాం

● బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకే జాతి పక్షులు

● బీజేపీ నిర్వహించిన 'విజయ సంకల్ప సభ'లో ప్రధాని నరేంద్ర మోడీ







**సంగారెడ్డి,కలంకౌంటర్ :** అవినీతిని బయటపెడుతున్నాననే అక్కసుతో కాంగ్రెస్ పార్టీ తనపై విమర్శలు చేస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. కుటుంబ పాలన సాగించేవారిలో అభద్రతా భావం ఎక్కువని చెప్పారు. సంగారెడ్డిలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'విజయ సంకల్ప సభ'లో ఆయన మాట్లాడారు. విదేశాల్లో తెలుగు ప్రజలు కీలక భూమిక పోషిస్తున్నారన్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కుటుంబ పార్టీలు పాలించాయి. ఆ పార్టీలు ఉన్నచోట ఆయా కుటుంబాలు బాగుపడ్డాయి. దోచుకోవడానికి వారికి ఏమైనా లైసెన్స్ ఉందా?. వారసత్వ రాజకీయాలను వ్యతిరేకిస్తున్నా. కుటుంబ పార్టీల వల్ల ప్రతిభ ఉన్నవారికీ అన్యాయం జరుగుతోంది. యువతకు అవకాశాలు దొరకడం లేదు. మీ ఆశీర్వాదాలు, నమ్మకాన్ని వృథా కానివ్వను.. ఇది మోదీ గ్యారంటీ. ప్రజల నమ్మకాన్ని వమ్ము కానివ్వను. వారసత్వ నేతలకు భయం పట్టుకుంది. ఆ పార్టీల నేతలు సొంత ఖజానా నింపుతున్నారు. కుటుంబ పాలకుల అవినీతి దళాన్ని వెలికితీస్తున్నా. దోచుకున్న నల్లధనం దాచుకోవడానికే విదేశాల్లో ఖాతాలు తెరిచారు. మేమంతా మోడీ కుటుంబమే అని తెలంగాణ ప్రజలు అంటున్నారు. రాష్ట్ర యువత కలలను సాకారం చేస్తా. 70 ఏళ్లలో కాంగ్రెస్ చేయలేని పనిని పదేళ్లలో చేసి చూపాం. కాంగ్రెస్, భారాస రెండూ ఒక్కటే. ఆ పార్టీలు కుమ్మక్కయ్యాయని ప్రజలందరికీ అర్థమైంది. కాళేశ్వరం పేరుతో రూ.కోట్లు దోచుకున్నారు. తెలంగాణలో బీజేపీ పట్ల ఆదరణ పెరుగుతోంది. ప్రపంచానికి మనదేశం ఆశాకిరణంగా మారింది. భారత్‌ను సరికొత్త శిఖరాలకు చేర్చాలి. ఇచ్చిన మాట ప్రకారం ఆర్టికల్ 370 రద్దు హామీ అమలు చేశాం. అయోధ్య రామమందిరం నిర్మిస్తామని చెప్పాం. ప్రపంచం గర్వించే రీతిలో రాముడి ప్రతిష్ఠాపన జరిగిందని నరేంద్ర మోడీ అన్నారు.

**బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఏముందో ప్రజలకు తెలుసు :** ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణలో పలు ప్రాంతాల్లో పర్యటించారు. పటాన్ చెరులో నిర్వహించిన బీజేపీ విజయ సంకల్ప సభకు హాజరయ్యారు. ఈ సభలో మోడీ ప్రసంగిస్తూ తెలంగాణలో బీజేపీ పట్ల ఆదరణ పెరుగుతోందని వెల్లడించారు. తాము మోదీ కుటుంబ సభ్యులమని తెలంగాణ ప్రజలు అనుకుంటున్నారని వివరించారు. మీ కలలే నా సంకల్పం అని స్పష్టం చేశారు. 140 కోట్ల మంది భారతీయులే తన కుటుంబం అని ప్రధాని మోడీ తెలిపారు. మాదిగల అభ్యున్నతికి అన్ని చర్యలు తీసుకున్నామని, మాదిగల సమస్యలను అర్థం చేసుకున్నామని చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకే జాతి పక్షులు అని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఏముందో ప్రజలకు తెలుసు అని వ్యాఖ్యానించారు. తెలంగాణ సంక్షేమం కోసం తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. మోడీ గ్యారెంటీ అంటే గ్యారెంటీగా జరిగి తీరుతుందన్నారు. మోడీ ఏదైతే చెబుతాడో అదే చేసి చూపిస్తాడని పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేస్తామని చెప్పాం. చేశామా, లేదా? మాట ఇచ్చి బీజేపీ నిలబెట్టుకుందా, లేదా? ఆర్టికల్ 370పై సినిమాలే వస్తున్నాయి. అయోధ్య భవ్య మందిరం నిర్మిస్తామన్నాం...నిర్మించామా, లేదా? అయోధ్య రామయ్యను మీరంతా స్వాగతించారా, లేదా?" అని ప్రశ్నించారు.

**భారత్ ను ప్రపంచంలో అగ్రగామి దేశంగా చేస్తాం :** భారత్ ను ప్రపంచంలో అగ్రగామి దేశంగా నిలుపుతామని నరేంద్రమోడీ ఉద్ఘాటించారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికశక్తిగా భారత్ ను తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఈ గ్యారెంటీని నిలబెట్టుకుంటామని, ఇది మోడి గ్యారెంటీ అని పేర్కొన్నారు. భారత్ ప్రపంచానికి ఆశాకిరణంలా మారిందన్నారు. కాంగ్రెస్ వందల కోట్ల అవినీతిని బద్దలు కొడుతున్నానని, కాంగ్రెస్ నేతలు తనను తిడుతున్నారని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. వారసత్వ రాజకీయాలను తాను వ్యతిరేకిస్తున్నానని స్పష్టం చేశారు. కుటుంబ వాదం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తుందని అభిప్రాయపడ్డారు. కుటుంబ వాదులకు దోపిడీ చేసే లైసెన్స్ ఉందా? అని ప్రశ్నించారు. కుటుంబ పార్టీలు ఉన్న చోట ఆ కుటుంబాలు బాగుపడ్డాయి కానీ ప్రజలు బాగుపడలేదని పేర్కొన్నారు. కొందరు కుటుంబవాదులు గిఫ్టులు తీసుకుని తమ ఖజానా నింపుకుంటారు. నాకు వచ్చిన గిఫ్టులను వేలం వేసి దేశం కోసమే ఖర్చు చేస్తున్నా అని మోడీ వివరించారు. కుటుంబవాదులు పెద్ద పెద్ద బిల్డింగులు కట్టుకున్నారు. నేను మాత్రం ఇప్పటివరకు ఒక్క ఇల్లు కూడా కట్టుకోలేదని వెల్లడించారు. కొందరు బ్లాక్ మనీ దాచుకోవడానికి విదేశీ బ్యాంకుల్లో ఖాతాలు తెరిచారని ఆరోపించారు.

**దక్షిణ భారతానికి తెలంగాణ రాష్ట్రమే గేట్ వే :** దక్షిణ భారత దేశానికి తెలంగాణ రాష్ట్రమే గేట్ వే అని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. రెండు రోజుల పర్యటనలో

- 2లో

# రాజ్‌భవన్‌లో సైనిక్ వెల్ఫేర్ బోర్డు మేనేజింగ్ కమిటీ సమావేశం





**విజయవాడ,కలంకౌంటర్ :** రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ బోర్డు మేనేజింగ్ కమిటీ సమావేశం ఆంధ్రప్రదేశ్ గవర్నర్, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ చైర్మన్ ఎస్.అబ్దుల్ నజీర్ అధ్యక్షతన మంగళవారం రాజ్ భవన్‌లో జరిగింది. సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ వి . వెంకట రెడ్డి సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ పనితీరు, గత సంవత్సరాల్లో నిర్వహించిన కార్యక్రమాల గురించి కమిటీ సభ్యులకు వివరించారు. రిటైర్డ్ సైనికులు, డిపెండెంట్ల సంక్షేమం కోసం అమలు చేసిన ప్రస్తుత పథకాలను సమీక్షించడానికి, వివిధ పథకాల కింద ప్రత్యేక ప్రోత్సాహకాలు, గ్రాంట్లు మొదలైన వాటి పెంపునకు ప్రతిపాదించిన నిర్ణయాలను రాష్ట్ర మేనేజింగ్ కమిటీ పరిశీలన కోసం సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ కమిటీ సభ్యులకు సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్. జవహర్‌రెడ్డి, హోం శాఖ ప్రధాన కార్యదర్శి హరీష్ కుమార్ గుప్తా, తెలంగాణ & ఆంధ్ర సబ్ ఏరియా సికింద్రాబాద్ మేజర్ జనరల్ రాకేష్ మనోచా, హోం శాఖ ప్రత్యేక కార్యదర్శి జి. విజయ్ కుమార్, హెచ్‌క్యూ డైరెక్టర్ బ్రిగ్. రోహిత్ మెహతా, సదరన్ కమాండ్ పూణే జాయింట్ సెక్రటరీ ఎ.కె. ధర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తానేటి వనిత పర్యటన





**నల్లజర్ల,కలంకౌంటర్ :** గోపాలపురం నియోజవర్గం నల్లజర్ల మండలం ఘంటా వారి గూడెం గ్రామంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో సమావేశం నిర్వహించిన రాష్ట్ర హోంశాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత.. ఈ కార్యక్రమానికి ముందుగా స్థానిక శివాలయంలోని శ్రీ లలిత కామేశ్వర స్వామి వారిని దర్శించుకున్న హోమ్ మంత్రి..కార్యక్రమంలో పాల్గొన్న రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్.

# బిజేపీ అభ్యర్థి గా అవకాశం ఇవ్వండి

● పార్టీ అధ్యక్షురాలికి విజ్ఞప్తి



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం బిజెపి అసెంబ్లీ అభ్యర్థిగా తన పేరును ప్రకటించాలని రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ని కలిసిన పంతం. గజేంద్ర.గత 35 సం.లుగా సీనియర్ నాయకుడిగా అందరిని కలుపుకొని పార్టీ అభ్యున్నతికి కృష్ణాజిల్లా సమగ్ర అభివృద్ధికై నిరంతరం పోరాటాలు చేస్తూ మచిలీపట్నం పోర్ట్ సాధనకై ఎంతో కృషి చేసిన నాయకుడిగా, జిల్లా రాష్ట్ర స్థాయి లో అనేక బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తు 2019 అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన అనుభవం ఉందని మచిలీపట్నం నియోజకవర్గం లో బిజెపి పట్ల మంచి ఆదరణ ఉన్న నియోజకవర్గంగా రాష్ట్ర నాయకత్వం గుర్తించాలని, మిత్రపక్షమైన ఒంటరిగానైనా పోటీ చేయుటకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి కి తెలిపారు.

# హ్యాండ్ రైటింగ్ పోటీల్లో తిరువూరు బ్రాంచ్ విద్యార్థుల కు ప్రథమ స్థానం



**తిరువూరు (ఎన్ టి ఆర్ జిల్లా),కలంకౌంటర్ :** ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో నారాయణ విద్యాసంస్థలు ఆధ్వర్యంలో జరిగిన హ్యాండ్ రైటింగ్ పోటీలలో ప్రథమ స్థానం సంపాదించిన తిరువూరు నారాయణ స్కూల్ విద్యార్థులు. రాష్ట్రవ్యాప్తంగా నారాయణ విద్యాసంస్థలలో ఫిబ్రవరి లో జరిగిన హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్లో ఆంధ్ర, తెలంగాణలోని 600 బ్రాంచ్ లలో జరిగిన ఈ పోటీలలో సుమారు లక్ష పైగా విద్యార్థులు తమ ప్రతిభను చూపారు.రెండు రాష్ట్రాల్లో జరిగిన ఈ పోటీలలో తిరువూరు బ్రాంచ్ విద్యార్థులు ఎం . దీప్తి లోచన 8th క్లాస్ స్టేట్ ఫస్ట్ ర్యాంక్స్ సాధించారు. రుష్మిత సెకండ్ క్లాస్. D. ఉత్తిష్ఠ 3th క్లాస్ జి ప్రణీత 4th క్లాస్ ఈ కాంపిటేషన్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులకు కృష్ణ జోన్ ఏజీఎం బి హరీష్ ఆర్ఐ గురు ప్రసాద్ ప్రిన్సిపల్ ఎం వెంకటరత్నం డీన్ వెంకట దాసు వైస్ ప్రిన్సిపాల్ ఈ దీక్షిత, ఏవో ఇతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

# అన్నదానం





**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అన్నదానం కార్యక్రమం లో భాగంగా చిన్నారి శీతాల బస్వాతేజ్ పుట్టినరోజు సందర్భంగా తల్లి తండ్రులు కుటుంబ సభ్యులు పేదలకు అన్నదానం చేశారు. ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ లిమోటమ్రి బాబా ప్రసాద్, విశిష్ట అతిథిగా ప్రముఖ కాంట్రాక్టర్ మోటేపల్లి రత్నరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది రాజేష్ సహాయ సంస్థ అధ్యక్షులు ఉస్మాన్ బాషా,మీడియా విభాగం కాగిత సాంబశివరావు, మహిళ విభాగం కార్యదర్శి నూర్జహాన్, ఖాజా,మధు తదితరులు పాల్గొన్నారు

# సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం మండలం కానూరు గ్రామంలో మంగళవారం శ్రీ సత్య సాయి మహిళా వైద్య శిబిరం జరిగింది. 37 మంది మహిళలను పరీక్షించి వారిలో 22 మందికి పిఏపి, ఎస్ఎంఈఏఆర్ పరీక్షలు నిర్వహించారు. విజయవాడకు చెందిన డా.వి భవాని,డా. అరుణ కాత్యాయని, డా. శ్రీదుర్గ పరీక్షలు నిర్వహించారు. డా. కె శివప్రసాద్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో 36 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి యేటా జూన్ 20వ తేదీన రెవెన్యూ దినోత్సవం : ఉత్తర్వులు జారీ చేసిన సిఎస్



**అమరావతి,కలంకౌంటర్ :** ప్రతి యేటా జూన్ 20వ తేదీన రెవెన్యూ దినోత్సవంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు జిఓ ఎంఎస్.సంఖ్య 81 ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.జూన్ 20వ తేదీని రెవెన్యూ దినోత్సవంగా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్యులు జారీ చేసిన నేపధ్యంలో మంగళవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు నేతృత్వంలోని అసోసియేషన్ ప్రతినిధులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి దుస్సాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు .ఈసందర్భంగా సిఎస్ డా.జవహర్ రెడ్డి మాట్లాడుతూ రానున్నరోజుల్లో రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించాలని రెవెన్యూ అసోసియేషన్ ను మరియు రాష్ట్రంలోని యావత్తు రెవెన్యూ సిబ్బందికి సూచించారు.ఇక మీదట ప్రతి ఏటా జూన్ 20వ తేదీ రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్నవివిధ సేవలు ముఖ్యంగా భూసంబంధిత సేవలు,పలు రకాల సర్టిఫికెట్ల జారీ,రెవెన్యూ రికార్డుల ప్రదర్శన అనగా ప్రభుత్వ,దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించి అడంగల్,ఆర్ఓఆర్,1బి అంశాలపై మండల,జిల్లా స్థాయిల్లో సభలు సమావేశాల ద్వారా ముఖ్యంగా రైతులు,ప్రజలకు అవగాహన కలిగించాలని సిఎస్ ఆఉత్తర్వుల్లో పేర్కొన్నారు.అదే సమయంలో రెవెన్యూ శాఖ ద్వారా భవిష్యత్తులో మరిన్నిమెరుగైన సేవలు అందించేందుకు వీలుగా ప్రజలు,ప్రజా ప్రతినిధుల నుండి ఫిర్యాదులు,విజ్ఞాపనలు స్వీకరించాలని ప్రభుత్వ ఉత్వర్వుల్లో స్పష్టం చేశారు.అంతేగాక రెవెన్యూ దినోత్సవం సందర్భంగా రెవెన్యూ శాఖలో ఉత్తమ సేవలందించిన విశ్రాంత రెవెన్యూ సిబ్బందిని సత్కరించడం తోపాటు రెవెన్యూ శాఖలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రసంశా పత్రాలను అందించడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని ఈఉత్తర్వుల్లో తెలిపారు. రెవెన్యూ శాఖ చరిత్ర గమనాన్నిఒకసారి పరిశీలిస్తే 1786 జూన్ 20వ తేదీన బోర్డు ఆఫ్ రెవెన్యూగా ఏర్పాటైంది.అప్పటి నుండి రెవెన్యూ శాఖ భూసంబంధిత అంశాలను ల్యాండ్ రెవెన్యూ(వాటర్ టాక్సు)ఎగ్జిక్యూటివ్ మెజిస్టీరియల్ అధికారాలు,ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొనే అంశాల్లో రెవెన్యూ శాఖ చురకైన పాత్ర పోషిస్తోంది.అంతేగాక ఓటర్ల నమోదు,ఎన్నికల నిర్వహణ,సినిమాటోగ్రఫీ చట్టం సహా పౌర సరఫరాలకు సంబంధించిన పలు చట్టాల పటిష్ట అమలు,ప్రోటోకాల్ విధులకు సంబంధించిన అంశాలను సమర్ధవంతంగా నిర్వహించడం జరుగుతోంది. రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్నసేవలకు గుర్తుగా ప్రత్యేకంగా ఒక రోజును రెవెన్యూ దినోత్సవంగా ప్రకటించాలన్న రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు రాష్ట్ర భూపరిపాలన శాఖ ముఖ్య కమీషనర్ ప్రభుత్వానికి తెలియజేయడంతో ప్రభుత్వం ఈమేరకు జూన్ 20వ తేదీని రెవెన్యూ దినోత్సవంగా ప్రకటిస్తూ జిఓ జారీ చేయడం జరిగింది.

# బీసీ డిక్లరేషన్ సభకు భారీగా తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు





**బంటుమిల్లి,కలంకౌంటర్ :** గుంటూరు జిల్లా మంగళగిరి సమీపమున మంగళవారం జరిగిన జై హెూ బీసీ సభకు పెడన నియోజకవర్గం తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు భారీగా తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు. గుంటూరు జిల్లా మంగళగిరి దగ్గర జరిగిన బీసీ డిక్లరేషన్ రిలీజ్ సందర్భంగా జరిగిన ఈ సభలో.. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గం లోని బంటుమిల్లి మండలం నుండి బంటుమిల్లి, రామవరపుమోడీ ,పెద్ద తుమ్మిడి , అర్తమూరు, మల్లేశ్వరం, బర్రిపాడు, సాతూలూరు,కొర్లపాడు,చినతుమ్మిడి, తదితర గ్రామాల నుండి టిడిపి శ్రేణులు భారీగా తరలి వెళ్లారు...

# జనసేనకు ఎన్నారైలు అందిస్తున్న సేవలు నిరూపమానం

● నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్



**గుంటూరు,కలంకౌంటర్ :** రాష్ట్ర రాజకీయాల్లో జనసేన ప్రస్థానం చారిత్రాత్మకమని నగర జనసేన అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. ఈ నెల 14 న జనసేన పార్టీ 10 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లండన్ లోనూ , బిర్మింగాంలో జనసైనికులు వేడుకలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆవిర్భావ వేడుకలకు సంబంధించిన గోడప్రతులను మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నా మాతృభూమి పై మక్కువతో రాష్ట్రంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న ఎన్నారైలను ఆయన అభినందించారు. ఈ క్రమంలో పవన్ కల్యాణ్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన జనసేన పార్టీకి ఆరంభం నుంచి పూర్తి మద్దతు ఇస్తూ పార్టీకి అన్నివిధాలా అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ నేపథ్యంలో ఈ నెల 9 న లండన్ లో , 10 న బిర్మింగాంలో జనసేన ఆవిర్భావ వేడుకలు జరపడం ఎంతో ముదావహం అని నేరేళ్ళ సురేష్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి , నగర ఉపాధ్యక్షుడు చింతా రేణుకారాజు , నగర కమిటీ సభ్యులు మిద్దె నాగరాజు , పులిగడ్డ గోపి , డివిజన్ అధ్యక్షులు గడ్డం రోశయ్య , శాంతికుమార్ , యజ్జు రాజేష్ ఖన్నా , పులిగడ్డ నాగేశ్వరరావు , సురేష్ , జగ్గా శేషగిరిరావు , శివనాగేశ్వరరావు , చంద్రశేఖర్ , తదితరులు పాల్గొన్నారు.

# బేడా(బుడగ)జంగం అధ్యక్షుడిగా వాకలయ్య - ఉపాధ్యక్షుడిగా విజయ రాజు



**పెడన( కృష్ణా జిల్లా),కలంకౌంటర్ :** పెడన పట్టణ బేడా(బుడగ)జంగం సంఘం వెల్ఫేర్ సొసైటీ కమిటీ అధ్యక్షుడిగా పస్తం వాకలయ్య, ఉపాధ్యక్షుడిగా సిరిగిరి విజయరాజు లను నియమించినట్టు బి బి జె సంఘం పెద్దలు తెలిపారు. ఈ మేరకు పట్టణంలో గల బేడ బుడగ జంగం వెల్ఫేర్ సొసైటీ హాలు నందు సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా మంగళవారం బేడా (బుడగ )జంగం యూనియన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు గా పస్తం వాకలయ్యని ఉపాధ్యక్షుడిగా సిరిగిరి విజయ రాజులను ఎన్నుకున్నామన్నారు. అనంతరం అధ్యక్షులు వాకలయ్య మాట్లాడుతూ బేడా(బుడగ)జంగం సంఘం పెద్దలు, ప్రజలు ఈ కమిటీలో నన్ను ఎన్నుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అంతేగాక తమ కుల అభివృద్ధి కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు . ఎప్పుడు ఎవరికి ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు .తనపై ఇంతటి బరువు బాధ్యతలు పెట్టినందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు .. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు తగినట్లు ఈ కమిటీ ని ముందుకు తీసుకుని వెళ్ళేవిధంగా ఈ పదవికి అన్ని రకాలుగా న్యాయం చేసి ఈ బేడా(బుడగ)జంగం కమిటీ కోసం అహర్నిశలు కష్టపడతామని అధ్యక్ష ,ఉపాధ్యక్షులు తెలిపారు. ఈ కమిటీ లో సెక్రటరీగా పస్తం పైడేశ్వరరావు , జాయింట్ సెక్రటరీ బైలపాటి నాని, కోశాధికారి పస్తం అబ్రహం,సలహాదారులు పస్తం మహాలక్షుముడు, బైలపాటి తుకరం, సభ్యులు పుట్ట సురేష్, కళ్యాణి దాసు, పస్తం సుందరబాబు, టేకు రాజశేఖర్ నూతన కమిటీ ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమం లో బేడా(బుడగ)జంగం హక్కుల పోరాట సమితి కృష్ణాజిల్లా ప్రెసిడెంట్ సిరిగిరి నాంచారయ్య కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

# మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యతనిస్తున్న మోడీ - త్రిపురమల్లు వాణి వెంకట్



**తెనాలి, కలంకౌంటర్ :** తెనాలి నారీ శక్తి వందన్ యాత్ర కార్యక్రమంలో రన్ ఫర్ నేషన్ రన్ ఫర్ మోడీ 2కె వాక్ కార్యక్రమాన్ని "బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు నడ్డి నాగమల్లేశ్వరీ యాదవ్" ఆధ్వర్యంలో తెనాలి నియోజక వర్గం అంగలకుదురు గ్రామం ఎస్ .సి కాలనీ లో జరిగింది.మహిళలు ల తో 2కే వాక్ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వాణి వెంకట్ మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రధానమంత్రి అయినప్పటి నుంచి అన్ని రంగాల్లో మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని, మహిళలు ఆర్థికంగా నిలబడడం కోసం అనేక సంక్షేమ పథకాలు అందుబాటులో తీసుకొచ్చారని పేర్కొన్నారు. ముస్లిం మహిళలకు త్రిబుల్ తలాక్ చట్టాన్ని ఎత్తివేసి మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారని, మహిళలకు 33శాతం రిజర్వేషన్ తీసుకొచ్చిన ఘనత కూడా మోడీదేనని అన్నారు. జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ మహిళల యొక్క అభ్యున్నతిని, ఆర్థిక విధానాన్ని, విద్యారంగాన్ని, బలోపేతం చేయడం కొరకు నరేంద్రమోడీ అనేక చట్టాలను రూపొందించారన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర ,మహిళా మోర్చా అధ్యక్షురాలు నాగ మల్లేశ్వరి , ప్రధాన కార్యదర్శి శ్రీకళ్యాణి, అధికార అధికార ప్రతినిధి పాటిబండ్ల రామకృష్ణ తెనాలి నియోజకవర్గ కన్వీనర్ వాసుదేవ నాయుడు మండల అధ్యక్షుడు నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మీ బిడ్డనంటున్నాడు... జర జాగ్రత్త ప్రజలారా...!!

●జగన్ కంపెనీలు కళకళ...రాష్ట్ర ఖజానా దివాలా! ● ...నారా లోకేష్,టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి.



**విజయవాడ, కలంకౌంటర్ :** గత అయిదేళ్లుగా ముఖ్య మంత్రి జగన్ రెడ్డిగారి సొంత కంపెనీలన్నీ వేలకోట్ల లాభాలతో కళకళలాడుతుంటే... అడ్డగోలు అప్పులతో రాష్ట్ర ఖజానాను మాత్రం దివాలా తీయించారు. ఒక్కటంటే ఒక్క కొత్త కంపెనీ తెచ్చి యువతకు ఉద్యోగాలివ్వడం చేతగాని ముఖ్యమంత్రి... అప్పులు తేవడంలో మాత్రం పిహెచ్ డి చేశారు. రాష్ట్ర పరిపాలనా కేంద్రం సచివాలయాన్ని రూ.370 కోట్లకు తాకట్టుపెట్టిన జగన్... తాజాగా రాష్ట్రంలో ఖనిజసంపదను తాకట్టుపెట్టి రూ.7వేల కోట్లు అప్పు తెచ్చారు. ఇప్పటికే మందుబాబులను తాకట్టుపెట్టి 33వేలకోట్లు అప్పు తెచ్చిన జగన్ జమానాలో ఇక మిగిలింది 5 కోట్లమంది జనం మాత్రమే. ఇప్పటికే నేను మీ బిడ్డనంటూ వేదికలపై ఊదర గొడుతున్న జగన్మోహన్ రెడ్డి మాటల వెనుక అంతర్యాన్ని గుర్తించి రాబోయే 2నెలలపాటు ఆయనతో జాగ్రత్తగా ఉండాల్సిందిగా రాష్ట్రప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను!!

# తిరుపతి ఎస్పీగా బాధ్యతల స్వీకరణ



**తిరుపతి,కలంకౌంటర్ :** తిరుపతి జిల్లా నూతన ఎస్పీగా కృష్ణ కాంత్ పటేల్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రశాంతా వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా చూడటమే తన తొలి బాధ్యతని ఆయన చెప్పారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు. తిరుపతి, తిరుమల భక్తులకు భద్రత కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకెళ్తానన్నారు. గతంలో ఇక్కడ పని చేసిన ఎస్పీ మల్లికా గార్గ్ సీఐడీ ఎస్పీగా బదిలీ అయిన విషయం తెలిసిందే.

# భారత్ ను ప్రపంచంలో అగ్రగామి దేశంగా చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

భాగంగా సోమవారం రాష్ట్రానికి వచ్చిన ప్రధాని మంగళవారం సంగారెడ్డి జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పటేల్ గూడాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. ఈ సభావేదికపైకి మోడీని బీజేపీ నేతలు పూల రథంలో ఆహ్వానించారు. ఓపెన్ టాప్ జీప్ ను పూలదండలతో అలంకరించి మోడీని అందులో తోడ్కొని వెళ్లారు. ప్రధాని మోడీతో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ కిషన్ రెడ్డి వాహనంలో వేదికపైకి చేరుకున్నారు. బీజేపీ కార్యకర్తలు మోడీపై పూల వర్షం కురిపించారు. ఈ సభలో మోడీ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలతో రెండో రోజు కూడా ఉండడం సంతోషంగా ఉందని చెప్పారు. సంగారెడ్డిలో రూ.9 వేల కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించామని, దేశంలోనే తొలి సివిల్ ఏవియేషన్ రీసెర్చ్ సెంటర్ ను బేగంపేటలో ప్రారంభించామని చెప్పారు. దీంతో ఏవియేషన్ రంగంలో తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు. పదేళ్లలో దేశంలో ఎయిర్ పోర్టుల సంఖ్య రెట్టింపు చేశామని తెలిపారు. ఘట్ కేసర్ – లింగంపల్లి మధ్య ప్రారంభించిన ఎంఎంటీఎస్ రైళ్లతో కనెక్టివిటీ పెరుగుతుందని చెప్పారు. రాష్ట్రాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని తమ ప్రభుత్వం నమ్ముతుందని మోడీ చెప్పారు.

# ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ని కలిసిన ఐబీ ప్రతినిధులు

**వెలగపూడి,కలంకౌంటర్ :** ఇంటర్నేషనల్ బాకలరియేట్ బోర్డు ప్రతినిధులు మంగళవారం పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ని సెక్రటేరియేట్ లో కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పర్యటిస్తున్న ఐబీ బృందాల పర్యటన సారాంశం, భవిష్యత్తు ప్రణాళిక, అమలు విధానం వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ డా. బి.ప్రతాప్ రెడ్డి , ఐబీ ప్రతినిధులు జెన్, ఎలెన్, జేమ్స్ , ఎస్సీఈఆర్టీ ప్రతినిధి సుధాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్రుడుకి నీరాజనాలు

● అడుగడుగునా అపూర్వ ఆదరణ







**బాపట్ల జిల్లా,కలంకౌంటర్ :** బాపట్ల జిల్లాలో ప్రస్తుత పరిణామాలు సంకీర్ణ ప్రభుత్వం కి ఎంతో అనుకూలంగా ఉంటూ ప్రజాదరణ లభిస్తూ దూసుకుపోతుంది. ఈ క్రమంలో ఇంత ఆదరణకు కారణం మీ మాట... నా బాట కార్యక్రమం.ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో73 వేల గృహాలు సందర్శించి 2500 కిలోమీటర్లు నడిచి ప్రతి ఇంటిలో ఆడపడుచులను పలకరించిన వ్యక్తి వేగేసిన నరేంద్ర వర్మ. వైసీపీ అరాచక పాలనలో రాష్ట్రం ఎన్నో సమస్యలు ఎదుర్కొంటుంది. ప్రతి కుటుంబం పరిస్థితి అగమ్య గోచరం గా మారింది. టీడీపీ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని నియోజకవర్గ టీడీపీ బాధ్యులు వేగేసిన నరేంద్ర ప్రతి ఇంటికి వివరించారు. పిట్టలవాని పాలెం గ్రామంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిని వేగేసిన పలకరించటం తో ప్రతి కుటుంబం పులకరించింది. వేగేసిన కలం కౌంటర్ ప్రతినిధి తో ముఖా ముఖి గా మాట్లాడుతూ నా లక్ష్యం ప్రజల సంక్షేమం అన్నారు. ఈ సంక్షేమం కోసం నిరుద్యోగులకు తమ ఫౌండేషన్ద్వారా ఉద్యోగావకాశాలు కలిపిస్తా మని హామీ ఇచ్చారు.ప్రతి గ్రామం లో త్రాగు నీరు, సాగు నీరు అందించే బాధ్యత టీడీపీ ప్రభుత్వం తీసుకుంటుంది అన్నారు.బాపట్ల జిల్లా కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా నాశనం అయ్యింది అన్నారు. మురుగు నీరు పారుదల లేక దోమల ఉధృతి అధికంగా ఉంది అన్నారు.జిల్లా కేంద్రంలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో అధికార పార్టీ పూర్తిగావిఫలం అయ్యింది అన్నారు.అసాంఘిక కార్యకలాపాలకు బాపట్ల కేంద్రం ఒక హబ్ గా తయారు అయ్యింది అన్నారు. విద్యార్థుల భవిష్యత్ ను తాకట్టు పెట్టి తమ స్వార్ధ ప్రయోజనాల కోసం గంజాయి ని ప్రోత్సహిస్తున్నారని నియోజకవర్గ స్థాయిలో చర్చ జరగటం బాధాకరం అన్నారు. నియోజకవర్గ అబివృద్ధి కోసం కోసం ఒక ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ప్రతి ఇంటికి నీటి కుళాయిలు ద్వారనీరు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో అధికారపార్టీ అకృత్యాలు, అసాంఘిక కార్యకలాపాలు అరికట్టి, నిస్వార్ధంగా, పారదర్శకంగా పాలన అందిస్తామన్నారు. రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ సంకీర్ణప్రభుత్వం లో టీడీపీ గెలుపు తధ్యం అంటూ ప్రజలకు తెలియజేసారు. ప్రతి ఒక్కరూ తనను ఆదరించి తమ అమూల్యమైన ఆయుధం తో గెలుపు చేకూర్చాలని కోరారు.

# విద్యార్థులు కష్టపడి చదివి నైతిక విలువలతో ఉన్నత స్థాయికి ఎదగాలి - డాక్టర్ బి.వి రమణ






**కందుకూరు,కలంకౌంటర్ :** విద్యార్థులు కష్టపడి చదివి నైతిక విలువలతో ఉన్నత స్థాయికి ఎదగాలని డాక్టర్ బి వి రమణ అన్నారు. వలేటివారిపాలెం మండలం పోకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 10వ తరగతి చదివే విద్యార్థులకు అమ్మ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు డాక్టర్ బి.వి రమణ దంపతులు అట్టలు, పెన్నులు, విద్యాసామగ్రిని జడ్పిటిసి ఇంటూరి భారతి, ఎంపీపీ పునుగోటి మౌనిక చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఇంటూరి భారతి మాట్లాడుతూ విద్యార్థులను తమ సొంత బిడ్డల్లా చూసుకునే డాక్టర్ బి వి రమణ దంపతులు పోకూరు పాఠశాలలో ఉండటం విద్యార్థుల అదృష్టం అని అన్నారు. డాక్టర్ బి.వి. రమణ దంపతుల సేవలు అభినందనీయమని ఆమె కొనియాడారు. డాక్టర్ బి.వి.రమణ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి, మెలకువలతో పరీక్ష రాసి ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని విద్యార్థులను కోరారు. అనంతరం డాక్టర్ బి.వి.రమణ దంపతులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మూలగుంటపాడులో టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభించిన స్వామి, సత్య






**సింగరాయకొండ, కలంకౌంటర్ :** మండలం లోని మూలగుంటపాడు గ్రామం పార్టీ కార్యాలయం ప్రారంభించిన కొండపి శాసనసభ్యులు డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి , రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య . అనంతరం సత్య జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల పార్టీ నాయకులు.

# "దర్శిని" పోస్టర్ లాంచ్ చేసిన ఎంపీ సత్యనారాయణ



**హైదరాబాద్,కలంకౌంటర్ :** V 4 సినీ క్రియేషన్ బ్యానర్ పై డాక్టర్ ఎల్.వి సూర్యం నిర్మాతగా, డాక్టర్ ప్రదీప్ అల్లు దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా "దర్శిని". వికాస్.జి.కే, శాంతి హీరో హీరోయిన్ లు గా సరికొత్త కథనంతో తెరకెక్కుతున్న ఈ సినిమా త్వరలో విడుదల కి సిద్ధంగా ఉంది. ఈ సినిమా పోస్టర్ ని ఎంపీ ఎం వి వి . సత్యనారాయణ విడుదల చేసారు, ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సినిమా టీజర్ ,సాంగ్స్ చూసాను విజువల్ వండర్స్ అద్భుతంగా ఉన్నాయి,ఇది ఒక సైన్స్ ఫిక్షన్ సినిమా థ్రిల్లర్ జోనర్ ఇష్టపడే ప్రేక్షకులకి ఆనందం ఇస్తుంది.పాటలు వినసొంపుగా ఉన్నాయి. సినిమా హిట్ అవుతుందని నమ్మకం ఉంది, టీం అందరికి శుభాకాంక్షలు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఇటీవల టీజర్ విడుదల చేసాం, అందరికి టీజర్ బాగా నచ్చింది, మా సినిమా , మేము అనుకున్నట్లు అవుట్ ఫుట్ వచ్చింది.నిర్మాత డాక్టర్ ఎల్.వి సూర్యం త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం , ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ ద్వారా ఈ సినిమా ని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం,

# దివ్యాంగ విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



**కందుకూరు,కలంకౌంటర్ :** ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడుతున్న దాతల సహకారం మరువలేనిదని స్థానిక మండల విద్యాశాఖ అధికారులు ఎంవివి ప్రసాదరావు, కే సుబ్బారెడ్డి లు పేర్కొన్నారు. మండలంలోని కోవూరు గ్రామానికి చెందిన కోవూరు మాల్యాద్రి పట్టణంలోని భవిత సెంటర్ లోని దివ్యాంగ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకలు, పెన్సిల్, బలపాలు మంగళవారం పంపిణీ చేశారు. అలాగే చిన్నారులకు మధ్యాహ్న భోజనం, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ ప్రసాదరావు మాట్లాడుతూ దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. దివ్యాంగ విద్యార్థులకు పలకలు, రాత పుస్తకాలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. మరో ఎంఈఓ సుబ్బారెడ్డి మాట్లాడుతూ దాతల సహాయం దివ్యాంగ విద్యార్థులకు ఎంతగానో తోడ్పాటు అందిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో దివ్యాంగులకు భవిత కేంద్రాలు శిక్షణనందిస్తున్నాయని తెలిపారు. భవిత కేంద్రాలలో నిత్యకృత్యాలతో పాటు విద్య, స్పీచ్థెరపీ, ఫిజియోథెరఫి తదితరాల్లో వారికి మెళకువలను నేర్పిస్తున్నట్లు చెప్పారు. ఈ భవితా కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీ కె. ఉదయలక్ష్మి, ఆయా కావ్య, ఐఈడిఎస్ఎస్ ఏసుదాసు, సీఆర్ఎంటీలు రమణారెడ్డి, శ్రీను, కిరణ్, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది కీర్తి, రాగమ్మ, శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేద నాయి బ్రాహ్మణ కళాకారులకు డోలు సన్నాయి బహుకరణ





**కందుకూరు,కలంకౌంటర్ :** పేద నాయి బ్రాహ్మణ కళాకారులకు తల్లిదండ్రులు లేని కళాకారుల పిల్లలకు ఉచిత డోలు నాదస్వరం బహుకరించిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైఎస్ఆర్సిపి జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కందుకూరు వాస్తవ్యులు వల్లూరి. కోటేశ్వర రావు. ఈ సందర్భంగా వల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ పాకల గ్రామంలో ప్రతి సంవత్సరం లక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణం సందర్భంగా తమ తల్లిదండ్రులైన కీర్తిశేషులు వల్లూరు బాలకోటయ్య శేషమ్మ జ్ఞాపకార్థం తాను, తన సోదరులు వల్లూరు సాంబశివరావు ప్రతి సంవత్సరం నాయి బ్రాహ్మణ పిల్లలకు ఉచితముగా నాదస్వరం డోలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. న్యాయవాది వసంతలక్ష్మి మాట్లాడుతూ పేద పిల్లలు నాయి బ్రాహ్మణులు ఎవరైనా తమ దృష్టికి తీసుకొస్తే తాము వారికి ఫీజులు,బట్టలు, పుస్తకాలు ఉచితంగా అందజేస్తామని తెలిపారు. కొత్తకోట వెంకటరావు, సుశీల దంపతులు ఈ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాకల శ్రీహరి, కొత్తకోట శ్రీనివాసులు మరియు పాకల నాయి బ్రాహ్మణులు పాల్గొని జయప్రదం చేశారు. తదుపరి అన్న ప్రసాద్ వినియోగం జరిగింది.

# రూ. 3.55 లక్షల వార్షిక వేతనంతో 15 మంది "ప్రకాశం" విద్యార్థుల ఎంపిక - డా..కె. విజయ శ్రీనివాస్



**కందుకూరు,కలంకౌంటర్ :** ఆర్.కె. ఇన్ఫోసిస్టమ్స్ కార్పొరేట్ కంపెనీ సోవ-ంవారం ఆన్ లైన్ ద్వారా నిర్వహించిన ఇంటర్వ్యూలో 15 మంది ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులను ఎంపిక చేసింది. డెవలప్మెంట్ ఇంజనీర్లుగా వీరిని ఎంపిక చేసి ఆఫర్ లెటర్లను మంగళవారం మెయిల్ ద్వారా పంపినట్లు టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె.విజయ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ హెడ్ ఆఫీసు గా ఉన్న ఆర్కే సిస్టమ్స్ హైదరాబాద్ బ్రాంచ్ కి తమ విద్యార్థులను ఎంపిక చేసినట్లు ఆయన చెప్పారు. ఉద్యోగ నియామకాల సంక్షోభ సమయంలో ఏడాదికి 3.55 లక్షల వేతనంతో తమ విద్యార్థులను ఎంపిక చేసుకోవడం హర్షదాయకమని కరస్పాండెంట్ రామయ్య పేర్కొన్నారు. అలాగే కంపెనీ హెచ్.ఆర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ విజయ శ్రీనివాస్, ప్లేస్మెంట్ ఆఫీసర్ బాలకృష్ణ, సిస్టమ్స్ నిర్వాహకురాలు సుమలత లకు రామయ్య అభినందనలు తెలిపారు.

# ప్రకాశం" లో విద్యార్థులకు ధ్యాన కేంద్రం



**కందుకూరు,కలంకౌంటర్ :** ఓపిక, ఓర్పు మానసిక బలాన్ని చేకూరుస్తాయని కందుకూరు పిరమిడ్ స్థాపకులు సాయిరాం పేర్కొన్నారు. ఇవి ధ్యానం ద్వారా లభిస్తాయని స్పష్టం చేశారు. సోమవారం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ ఓపెన్ ఆడిటోరియంలో విద్యార్థులతో ధ్యానం చేయించే కార్యక్రమానికి శ్రీకారం చేశారు. దశాబ్దం క్రితం కందుకూరులో తాము ఆధ్యాత్మిక గురువు పత్రీజి శిష్యులుగా ధ్యాన కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. పలు పిరమిడ్ కేంద్రాలను కూడా స్థాపింప చేసి ధ్యానాన్ని వ్యాపింప చేశామన్నారు. కొన్ని కేంద్రాలలో గంటన్నరకు పైగా ధ్యానం చేసే వ్యక్తులు కందుకూరులో ఉండడం విశేషమన్నారు. విద్యార్థులే హాస్టల్ లో విద్యార్థులకు ధ్యాన ప్రక్రియ నిర్వహించే స్థాయికి తీర్చిదిద్ద గలనని విశ్వాసాన్ని సాయి వ్యక్తం చేశారు. కందుకూరు పట్టణంలో వేలాదిమంది ధ్యానంతో పలు రుగ్మతలను తొలగించుకొని శేష జీవితాన్ని హాయిగా గడుపుతున్న వివరాలను సోధాహరణంగా వెల్లడించారు. కాలేజీలో జరిగే ధ్యాన తరగతుల పట్ల ప్రకాశం యాజమాన్యం ఆసక్తితో ఉందన్నారు. త్వరలో మీతో పాటు ధ్యానంలో సహచరునిగా కళాశాల కరస్పాండెంట్ కె.రామయ్య కూడా పాల్గొనేందుకు ఆమోదించడం విశేషమని విద్యార్థుల హర్షధ్వానాల మధ్య సాయి ప్రకటించారు. కళాశాల అకడమిక్స్ ఇంచార్జి ఎస్.ఎన్ మీరావలి విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించి ధ్యానంలో పాల్గొనే వారి సంఖ్యను వందలలో పెంపొందించాలని సాయిరాం వివరించారు.

# బుర్రా ను కలసిన పలువురు నాయకులు






**కందుకూరు,కలంకౌంటర్ :** సమన్వయకర్త బుర్రా మధుసూదన్ యాదవ్ ను ఆర్ అండ్ బి అతిథి గృహంలో వలేటివారిపాలెం మండలం చిన్న అమ్మపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ చెన్నిబోయిన ఓబులుకొండయ్య మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. వలేటివారిపాలెం మండలం అంక భూపాలపురం సర్పంచ్, వైయస్సార్ సీ పీ నాయకులు కందుకూరు రోడ్లు, భవనాల అతిథి గృహంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి బుర్రా మధుసూదన్ యాదవ్ ను శాలువతో సత్కరించారు. కందుకూరు ఆరవ వార్డుకు చెందిన నాయకులు, చనుమాల శ్రీధర్ ఆధ్వర్యంలో బృందావనం యువత బుర్రా మధుసూదన్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. వీరి తోపాటు పలువురు వైయస్ఆర్సీపీ కార్యకర్తలు నాయకులు కలిశారు.

# అంగరంగ వైభవంగా దామచర్ల సత్య జన్మదిన వేడుకలు

● ప్రజా సేవకే దామచర్ల కుటుంబం అంకితం : దామచర్ల సత్య



**కొండపి, కలంకౌంటర్ :** దామచర్ల కుటుంబం గత 30 సంవత్సరాలుగా ప్రజా సేవకే అంకితమైందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య తెలిపారు. మంగళవారం దామచర్ల సత్య జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు, పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే స్వామి తోపాటు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా టంగుటూరు మండలంలోని వల్లూరమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి అస్సిస్సులు పొందారు. అనంతరం తూర్పునాయుడుపాలెం లోని స్వర్గీయ ఎన్టీఆర్ దామచర్ల విగ్రహాలకు నివాళులర్పించారు. అనంతరం టంగుటూరు లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో దగాపడ్డ దళితులు అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. కొండపి శాసనసభ్యులు ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయ స్వామి, మాగుంట రాఘవరెడ్డితదితర నాయకులు, కొండపి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్, శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గ ఇంచార్జి ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, సంతనూతలపాడు టీడీపీ ఇంచార్జి బి ఎన్ విజయ్ కుమార్, ఎర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జి గూడూరి ఏరీక్షన్ బాబు తోపాటు ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ, జేనసేన అధ్యక్షులు హాజరయ్యారు.



సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన చేవెళ్ల బీఆరెస్ ఎమ్మెల్యే కాలె యాదయ్య

-హైదరాబాద్,కలంకౌంటర్ :



బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో భేటీ అయిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్., ఆ పార్టీ ప్రతినిధుల బృందం

-హైదరాబాద్,కలంకౌంటర్ :

# అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన మంత్రి తానేటి వనిత







**నల్లజర్ల,కలంకౌంటర్ :** నల్లజర్ల మండలం పోతవరం గ్రామంలో దాదాపు 3 కోట్ల విలువైన అభివృద్ధి పనుల్లో భాగంగా పలు ప్రాంతాల్లో సీసీ రోడ్లు, రెండు చోట్ల ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ లను రాష్ట్ర హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత ప్రారంభించారు. మరో రెండు కోట్ల 95 లక్షల అంచనా అంచనా వేయడంతో నిర్మించే పోతవరం-యర్నగూడెం రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హెూం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రతిపక్షాలకు జగనన్నను ఎదుర్కొనే ధైర్యం లేక లేనిపోని అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. అబద్ధపు హామీలు, విషపు ప్రచారాలతో గుంపులు గుంపులుగా వస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమానికి.. జగనన్న ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమానికి తేడాలను ప్రజలు గమనించాలని ప్రజలను కోరారు. ముందుగా పోతవరం గ్రామంలో శ్రీ పాప నాగు వారి లే అవుట్ నందు 60KL. ట్యాంకు నిర్మాణాన్ని హెూం మంత్రి తానేటి వనిత ప్రారంభించారు. గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ ఆధ్వర్యంలో ఒక కోటి 4 లక్షల రూపాయలను జలజీవన్ మిషన్ నిధుల క్రింద కేటాయించారు. గ్రామంలో శ్రీశ్రీ కళ్యాణ మండపం వద్ద కానూరి హేమమాలిని నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ షాపు-26 ను హెూంమంత్రి ప్రారంభించారు. అనంతరం ఎస్సీ కాలనీ కొత్తపేటలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో 20 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లు ను ప్రారంభించారు. హై స్కూల్-సుభద్ర పాలెం రోడ్డులో గడపగడపకు మన ప్రభుత్వం, ఎంపీపీ నిధులతో నిర్మించిన 49 లక్షల విలువైన సిసి రోడ్లు, కల్వర్టుల పనులను ప్రారంభించారు. అలాగే 20 లక్షల రూపాయల వ్యయంతో గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో నిర్మించిన సిసి రోడ్డు, రిటైనింగ్ వాల్ ను ప్రారంభించారు. పోతవరం రైతు భరోసా కేంద్రం వద్ద ఒక కోటి నాలుగు లక్షల వ్యయంతో జల జీవన్ మిషన్ నిధులతో నిర్మించిన 60KL O.H.S.R. ట్యాంకు నిర్మాణాన్ని హెూం మంత్రి ప్రారంభించారు. గ్రామ పర్యటనలో చివరిగా.. రెండు కోట్ల 95 లక్షల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన పోతవరం నుండి యర్నగూడెం వెళ్లే రోడ్డుకు ఆమె శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బుర్రా ను మర్యాదపూర్వకంగా కలసిన దేవకి





**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి, కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ ను రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ నాయకులు, వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు కందుకూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గం సమన్వయకర్తగా బుర్రా మధుసూదన్ యాదవ్ ను నియమించిన సందర్భంగా వారికి శు భాకాంక్షలు తెలిపేందుకు కందుకూరు విచ్చేశానని అన్నారు. కనిగిరి నియోజకవర్గంలో లాగానే అత్యధిక మెజారిటీతో కందుకూరి నియోజకవర్గంలో కూడా విజయాన్ని సాధిస్తారని దేవకి ఆకాంక్షించారు. కందుకూరు నియోజకవర్గం లో తనకున్నబంధువులు,మిత్రులను, ఆర్యవైశ్యులను కలసి మంచి వ్యక్తి, ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా అండగా ఉండే వ్యక్తి బుర్రా కు మద్దతు తెలుపవలసిందిగా, రాబోయే ఎన్నికల్లో బుర్రా మధుసూదన్ యాదవ్ గెలుపుకు కృషి చేయాలని దేవకి వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు మండల ఆర్యవైశ్య నాయకులు చక్కా రామకృష్ణ పాల్గొన్నారు.

# దద్దాలకు మద్దతుగా దేవకి ప్రచారం



**కనిగిరి, కలంకౌంటర్ :** జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కనిగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ కు మద్దతుగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్ ఆధ్వర్యంలో 18వ వార్డు లో దద్దాల నారాయణ యాదవ్ సతీమణి భార్గవి తో కలసిరాష్ట్ర వైఎస్సార్సీపీ నాయకులు, వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. దద్దాల భార్గవి, దేవకి వెంకటేశ్వర్లు,అబ్దుల్ గఫూర్, వార్డు కౌన్సిలర్లు వైఎస్ఆర్సిపి నాయకులు ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన వైయస్సార్సీపి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను చేపట్టారని, పార్టీలకతీతంగా, కులమతాలకు అతీతంగాఅర్హులైన ప్రతి ఒక్కరికి అందజేశారని తెలిపారు. వీరందరూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా వైయస్సార్సీపీకి ఓటు వేసి దద్దాల నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని దేవకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పులిశాంతి,వైయస్ఆర్సీపీ నాయకులు మాణిక్యాలరావు,చింతం శ్రీను,పులి శ్రీనివాసరెడ్డి,బసిరెడ్డి పిచ్చిరెడ్డి,నాకా రామకృష్ణ, దేవకి రాజీవ్, కౌన్సిలర్ దేవకి సత్యవతి, వైయస్సార్సీపీ నాయకులు ఏడుకొండలు, కనుమల్లపూడి లక్ష్మీ మోహన్, కలక, దుర్గమ్మ, భాగ్యమ్మకౌన్సిలర్లు అందరూ పాల్గొన్నారు.





స్థానిక గోల్డ్ కన్వెన్షన్ హాల్ నందు వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్, వాసవి కపుల్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా పాల్గొన్న శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య(నాని) సతీమణి జయసుధ, ఈ కార్యక్రమంలో నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ ,డిప్యూటీ మేయర్ లు మాడపాటి విజయలక్ష్మి ,శీలం భారతి ,వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

-మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :









అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పేర్ని కిట్టు..

-మచిలీపట్నం,కలంకౌంటర్ :





Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com